

# ఒకే ప్రపంచం

### ఆంగ్లం : ఓ హెన్రీ
### తెలుగు : కె. రజనీకాంత్

అతను చురుకుగా కిటికీలోంచి లోపలికి ప్రవేశించాడు. అది ఒక ఖరీదైన నివాసం. కత్తిరించని బోస్టన్ లతలను చూసి ఆ ఇంటి యజమానురాలు ఏ సముద్రపు ఒడ్డునో కూర్చుని తన స్నేహితునికి తన సున్నిత, ఒంటరి హృదయాన్ని గురించి దయనీయంగా వర్ణిస్తూ ఉంటుందనుకున్నాడు. మూడో అంతస్తు కిటికీలోంచి కనిపిస్తున్న వెలుతురు చూసి ఇంటి యజమాని వచ్చి ఉంటాడనీ, కొద్దిసేపట్లో లైటార్పి విశ్రమిస్తాడనీ ఊహించాడు.

దొంగ సిగరెట్టు వెలిగించాడు. ఆ వెలుతుర్లో అతని ముఖాకృతి ఒక్క క్షణం మెరిసి మాయమైంది. అతను నీలం స్వెట్టరు వేసుకున్నాడు. అతను ముసుగు వేసుకోడు. అతని జేబులో 38-కాలిబర్ రివాల్వర్ ఉంది. అతని నోట్లో పిప్పరమెంటు గమ్ వుంది.

ఇంటి ఫర్నీచరు దుమ్ము పట్టకుండా గుడ్డలు చుట్టి ఉంది. వెండి అంతా సేఫ్ లాకరులో ఉంది. దొంగ చూపు మాత్రం యజమాని గదివైపు కేంద్రీకృతమై ఉంది. తనెప్పుడూ న్యాయమైన లాభాల కోసమే చూస్తాడు. కొంత డబ్బూ, ఒక వాచ్, టై-పిన్నూ; ఇటువంటివి చాలు తనకి.

దొంగ నెమ్మదిగా తలుపు తెరిచాడు. గదంతా మసక వెలుతురు పరచుకుని ఉంది. మంచం మీద ఒక వ్యక్తి నిద్రపోతున్నాడు. డ్రెస్సింగ్ టేబులు మీద కొన్ని బిల్లులు, వాచీ, తాళాలు, నలిగిన సిగార్స్ చెల్లాచెదురుగా పడున్నాయి.

డ్రెస్సింగ్ టేబుల్ వైపు నాలుగడుగులు వేశాడు దొంగ. మంచం మీద వ్యక్తి కీచుమని అరుస్తూ కళ్లు తెరిచాడు. అతని కుడి చెయ్యి తలగడ కిందకి జారి అక్కడే ఉండిపోయింది.

"కదలకు" అన్నాడు దొంగ. మంచం మీద పడుకుని వున్న ఇంటి యజమాని దొంగ చేతిలోని పిస్టల్‌ని చూసి చలనం లేకుండా కూర్చున్నాడు.

"నీ రెండు చేతులూ పైకెత్తు" ఆజ్ఞాపించాడు దొంగ.

ఇంటి యజమానికి చిన్న నెరిసిన గెడ్డం ఉంది. అతను కోపంగా విసుగు ప్రదర్శిస్తూ చూశాడు. అతను మంచం మీద లేచి కూర్చుని తన కుడి చెయ్యి పైకెత్తాడు.

"రెండో చెయ్యి కూడా" మళ్లీ ఆజ్ఞాపించాడు దొంగ.

"నా ఎడం చెయ్యిని ఎత్తలేను" అన్నాడు ఇంటి యజమాని.

"ఏమయ్యింది దానికి?"

"భుజానికి కీళ్లవాతం సోకింది"

"విషజ్వరం ఉందా?"

"ఉండేది. కానీ ఇప్పుడు లేదు"

దొంగ ఇంటి యజమాని వైపు తుపాకీ గురిపెట్టి ఒక్క క్షణం అలాగే నిలబడ్డాడు. అతను డ్రెస్సింగ్ టేబిల్ మీద వస్తువుల వైపోసారి చూసి, తిరిగి ఇంటి యజమాని వైపు చూపు సారించాడు.

"మొహాలు చూస్తూ నిల్చోకు. నువ్వు దొంగతనానికి వస్తే నీ పని నువ్వు చూసుకో. అక్కడ కొన్ని విలువైన వస్తువులు పడున్నాయి" అన్నాడు ఇంటి యజమాని మంద్ర స్వరంతో.

"క్షమించండి" అన్నాడు దొంగ పళ్లికిలిస్తూ. మీకున్న కీళ్లవాతమే నాక్కూడా ఉంది. నా ఎడం చేతికి. నేను కాక మరెవరైనా అయితే మీరు ఎడం చెయ్యి ఎత్తకపోవడం చూసి మిమ్మల్ని కాల్చేసి వుండేవారు"

"ఎంత కాలంగా ఉంది నీకు?" కూపీ లాగాడు ఇంటి యజమాని.

"నాలుగు సంవత్సరాలుగా ఉంది. కానీ, అది ఒక్కసారి వస్తే ఇక పోదు - నా ఈ మాటకు తిరుగులేదు"

"రాటిల్ స్నేక్ ఆయిల్ ఎప్పుడూ వాడలేదా?" ఉత్సాహం చూపిస్తూ అడిగాడు ఇంటి యజమాని.

" గాలన్లు " అన్నాడు దొంగ.

"కొందరు చిస్‌లమ్ మాత్రలు వాడతారు"

"చత్!" అన్నాడు దొంగ. ఆ వెంటనే, "అయిదు సంవత్సరాలు వాడాను. ఫలితం లేదు. క్రిందటేడు వాడిన జిలెడ్‌పొలిస్, పాట్స్ పెయిన్ బామ్‌లు కొంత తెరిపినిచ్చాయి."

"నీకు ఉదయం ఇబ్బందిగా ఉంటుందా లేక రాత్రా?" అడిగాడు ఇంటి యజమాని.

"రాత్రే" అన్నాడు దొంగ. "అది కూడా నేను బిజీగా ఉన్నప్పుడు. మీ చెయ్యి కిందకు దించొచ్చు. బ్లిక్కర్ స్టాప్స్ బ్లడ్ బిల్డర్ ప్రయత్నించారా?"

"లేదు. నీకు నెప్పి ముమ్మరంగా వస్తుంటుందా?"

"వస్తుంది. ఈ రెండవ అంతస్తు వన్ను మానేద్దామనుకుంటున్నాను. ఎందుకంటే, కొన్నిసార్లు మధ్యలోనే చిక్కుకుపోయాను. నేను మీకు చెప్పేదేమిటంటే - ఈ కుఱ్ఱ డాక్టర్లకి దీని గురించి సరిగ్గా తెలీదు."

"సరిగ్గా చెప్పావు. నేను దాదాపు వెయ్యి డాలర్లు ఖర్చు పెట్టాను. అయినా లాభం లేకపోయింది. నీ చెయ్యి వాస్తుంటుందా?"

"ఉదయాలూ, వర్షం కురిసినప్పుడు."

"నాకూ అంతే" అన్నాడు ఇంటి యజమాని. "వాతావరణంలో తేమ ఉంటే నా ఎడం చెయ్యి పంటినొప్పిలా సలుపుతుంది."

దొంగ తన చేతిలోని పిస్టల్‌ని ఓసారి చూసి, దాన్ని ఒడుపుగా జేబులోకి తోశాడు.

"ఒపొడిల్డాక్ ఎప్పుడూ వాడలేదా?" అడిగాడు దొంగ నిర్బంధిస్తున్నట్టుగా.

"ఛి ఛీ!" అన్నాడు ఇంటి యజమాని కోపంగా. "దానికన్నా వెన్న రాసుకోవడం మంచిది."

"నా చొరవకు మన్నించండి -బట్టలు వేసుకోండి. బయటకెళ్లి మందు తెచ్చుకుందాం. అబ్బా! మళ్లీ నొప్పి మొదలైంది!"

"వారం రోజుల్నించి నేను ఇతరుల సహాయం లేకుండా బట్టలు మార్చుకోలేకపోతున్నాను. థామస్ పడుకున్నట్టున్నాడు. అతన్ని-"

"ఫర్వాలేదు. నేను సాయం చేస్తాను."

ఆ మాట కెరటంలా వచ్చి ఇంటి యజమానిని ముంచేసింది. ఇంటి యజమాని తన గెడ్డాన్ని సవరించుకుని-

"నాకు ఇది మరీ అసాధారణంగా తోస్తోంది" అన్నాడు.

"ఇదిగో మీ చొక్కా" అన్నాడు దొంగ. "త్వరగా రండి. నాకు తెలిసిన వ్యక్తిని ఓం బెర్రీ ఆయింట్‌మెంటు రెండు వారాల్లో నయం చేసింది" అన్నాడు దొంగ.

ఇద్దరూ ఇంటి బయటకు వచ్చారు. హఠాత్తుగా యజమాని ఇంటిలోకి వెళ్లబోతూ "డబ్బులు తీసుకురావటం మర్చిపోయాను, క్రితం రాత్రి డ్రెస్సింగ్ టేబిల్ మీద పెట్టాను" అన్నాడు.

దొంగ అతని కుడి చెయ్యి వట్టుకుని "ఫర్వాలేదు" అన్నాడు మొరటుగా. "నా దగ్గర డబ్బుంది. విచ్‌హాజల్, వింటర్ గ్రీన్ నూనెను ఎప్పుడూ వాడలేదా?" అంటూ ఇంటి యజమానితోపాటు ముందుకు కదిలాడు దొంగ.

●

# పాఠక దర'హాసం'

* "మీ అల్లుడు మీ అమ్మాయిని ఇప్పుడు బాగా చూసుకుంటున్నాడా!?"

"ఏమో!..కంటి ఆపరేషన్ అయ్యాక ఇంకా కట్లు విప్ప లేదుగా!..."

* "డాక్టర్! పండుగ స్పెషల్‌గా పేషెంట్సుకి డిస్కౌంటు ఏమన్నా ఇస్తున్నారా!?" ఒక వ్యక్తి చిలిపిగా అడిగాడు.

"అనవసరంగా ప్రిస్క్రిప్షన్‌లో రాసే మందుల సంఖ్యను కొంత తగ్గించుకుంటాం" చెప్పాడు డాక్టర్.

* **భర్త:** రోజూ మహిళా మండలి సమావేశాలకి వెళుతున్నావుగా. అక్కడ ఏ విషయాలపై చర్చిస్తారు?

**భార్య:** ఆ రోజు ఎవరైతే సమావేశానికి రారో వారి గురించి మాట్లాడుకుంటాం.



* **సైకియాట్రిస్ట్:** మీరు ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్‌తో బాధ పడుతున్నారు. అందుకని మనస్సులో 'నేనే అందరికంటే గొప్పవాడిని. ఏ పనైనా చెయ్యగలను' అని అనుకోండి. మీ వ్యాధి తగ్గిపోతుంది.

**పేషెంటు(కొన్నాళ్లకు):** నా బొంద తగ్గింది. అలా అనుకునే ప్రేమించిన అమ్మాయికోసం ఆస్తంతా హారతి కర్పూరంలా అర్పించేశాను.

* "అదేమిటి! మీ ఆయన మీ చంటోడ్ని కూడా ఆఫీసుకు తీసుకెళ్తున్నాడు."

"ఇంటిదగ్గర సరిగా నిద్రపోక ఏడుస్తున్నాడు. ఆఫీసులోనైనా ఆయనతోపాటు 'నిద్ర'పోతాడని!...."

* **దర్శకుడు:** హీరోగారూ! మీరు ఈ సిన్మాలో తండ్రి పాత్ర, కొడుకుపాత్ర రెండూ పోషించాల్సి వుంటుంది.

**హీరో:** అయితే రెండుసార్లు మేకప్ చేసుకోవాల్సి వుంటుందన్నమాట.

**దర్శకుడు:** అక్కర్లేదు. కొడుకుపాత్ర వేసేప్పుడు మేకప్ చేసుకోండి. తండ్రిపాత్ర వేసేప్పుడు 'సహజంగానే' నటించండి.

* **రమ:** బ్యాంకు ఉద్యోగస్తుడ్ని పెళ్లి చేసుకోవడం పెద్ద తప్పయిపోయింది.

**లత:** ఏం...ఎందుకని!?

**రమ:** ప్రతిమాట ఫిక్సుడ్ డిపాజిట్‌లా వుండాలంటున్నాడు. మామూలుగా మాట్లాడితే అసలు నచ్చడంలేదు.

**-గుగ్గిలం శ్రీహరి, వేటపాలెం**

* **దుర్గ:** నీకేమే...డాక్టర్ మొగుడు...రెండు చేతులా సంపాదన. ఇక నువ్వు ఉద్యోగం చెయ్యక్కర్లేదు.

**సరస్వతి:** ఏం డాక్టరో ఏమో...రాత్రిళ్లు కూడా 'సిస్టర్!సిస్టర్!!' అంటూ ఒకటే కలవరింతలు!

**-డాక్టర్ వీరన్నాచారి,ఆరగిద్ద**

* **కళ్లడాక్టర్:** రేపు నీకు కట్లు విప్పుతాము. అప్పుడు మొట్టమొదట నీకేం కనిపిస్తుందో చెప్పుకో చూద్దాం.

**పేషెంటు:** మీ 'బిల్లు' సార్!....మీరు బిల్లు బాగా వేస్తారని విన్నాను. **-జె.ఎస్.ఎన్.స్వామి, తాడేపల్లిగూడెం**

* హోటల్‌లో టిఫిన్ చేద్దామని వెళ్లిన సుబ్బారావు సర్వర్‌తో-

"ఏమోయ్! వేడిగా ఏమున్నాయ్!?" అన్నాడు.

దానికి సర్వర్-

"పొయ్యిమీద అట్లపెనం, పొయ్యిలో నిప్పులు ఉన్నాయి సార్!" ఠక్కున జవాబిచ్చాడు.

**-పి.జోసఫ్‌కెనడీ, హైదరాబాద్.**

* **టీచర్:** రామూ! సూర్య కుటుంబం అంటే ఏమిట్రా?

**రాము:** సూర్యుడు, సూర్యుని భార్య, సూర్యుని పిల్లలు.....

**-డి.కుమార్, అల్లినగర్**

* "అదేమిటయ్యా! పిల్లవాణ్ణి సైకిల్‌మీద కూర్చోబెట్టి అలా ఏడిపించుకుంటూ వెళుతున్నావ్?" అడిగాడు ఒకతను.

"ఆc..నా సైకిల్‌కు బెల్లు లేదు..!"చెప్పాడు సైకిల్‌వాలా.

**-దాసరి రవి, రాయగిరి**

* "మీ ఆవిడ 'కనబడుట లేదు' అంటూ పేపర్లో ప్రకటన వేశావుగా. అందులో ఫోటోలో ముఖం సరిగ్గా కనబడకుండా ప్రింట్ చేయించావేమిటయ్యా?"

"కొంపదీసి ఎవరైనా గుర్తుపట్టి ఆచూకి చెబుతారేమోనని!" **-మాణిక్య ప్రసాద్, సదాశివనగర్**

* **టీచర్:** ఏరా సోమూ! స్కాం అంటే ఏమిటిరా?

**సోము:** స్కాం అంటే అదొక స్కీం సార్!!

**-బి.వెంకయ్య,గూడూరు**

* "రొట్టె,పాలు ఇచ్చాను కదరా! ఇంకా ఎందుకు ఏడుస్తున్నావ్?" అడిగింది తల్లి తన కొడుకును.

"పాలన్నీ రొట్టె తాగేసింది మమ్మీ!" చెప్పాడు బుడతడు.

* **జడ్జి:** ఏమ్మా! నువుకూడా నీ భర్తవెంట వెళ్లి దొంగతనాలు చేస్తున్నావా!?

**మహిళ:** అవును బాబయ్యా! ఈ కాలంలో ఒకరి సంపాదనతో ఇల్లు ఎలా గడుస్తుంది బాబయ్యా!

**-జి.మంజుల, రాకెట్ల,అనంతపురంజిల్లా.**

●

**చర్మపు మచ్చలు + కొత్త అన్వేషణ**

ప్యాచ్‌క్యూర్ వైద్యము    మచ్చలు పోగొట్టు తేలిక మార్గము

ప్యాచ్‌క్యూర్ వైద్యము - సంవత్సరాలుగా పరిశోధించి ఎక్స్‌పరిమెంట్లు మరియు టెస్టులు చేసి నాణ్యత గుర్తించిన తర్వాత రకరకములైన రంగుల మచ్చలుగల అనేకమందిపై 2 నుండి 8 వారములు ప్రయోగించటమైనది. ప్రయోగముచే రంగుమారుట, మచ్చలు పోగొట్టబడి అసలు చర్మము రంగులోనికి మారుట లాంటి అద్భుతమైన గుణములు రికార్డు చేయటమైనది. దీని సరాసరి ప్రభావము చర్మము మరియు రంగును గ్రహించు కణాలపై ఉండుటచే ప్రయోగము మొదలైన వెంటనే ప్రభావము కనబడును మరియు ఏరంగు మచ్చలైనను తేలికగా తొందరలో మానగలవు. ఎరుపు, నలుపు, తెలుపు లేక ఏ ఇతర రంగు మచ్చలచేనైననూ బాధపడువారు కేవలము 15 దినములు మాత్రమే ఉపయోగించండి మరియు తీక్షణమైన ప్రభావమును చూడండి. పొందుటకు : వయస్సు, మచ్చరంగు మరియు ఏ భాగముపైనున్నదీ వ్రాసిపంపుట తప్పనిసరి.

NATH AYURVEDASHRAM (A-4) P.O. KATRI SARAI (GAYA) - 805105